దసరా ప్రజల జీవితాల్లో నూతన విజయాలు నింపాలి

- సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కే సాబీర్ పాషా.



భద్రాద్రి కొత్తగూడెం / కొత్తగూడెం / అక్టోబర్ 19 / అక్షరం న్యూస్ –: : దసరా పర్వదినం ప్రజల జీవితాల్లో నూతన విజయాలను నింపాలని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కే సాబీర్ పాషా ఆకాంక్షించారు. విజయదశమిని పురస్కరించుకుని ఆయన ప్రజలకు శుభా కాంక్షలు తెలిపారు. చెడుపై సాధించిన విజయానికి నిదర్శనంగా జరుపుకునేది విజయదశమి పండుగను అందరూ సంతోషంగా జరుపుకోవాలన్నారు. ప్రజలంతా ఆయురారోగ్యాలు సుఖ సంతోషాలతో తులతూగాలన్నారు. ప్రజలంతా ఐఖ్యమత్యంతో కలిసిమెలిసి ముందుకు సాగాలని కోరారు.

కొత్తగూడెం నియోజకవర్గ ప్రజలకు కూనంనేని దసరా శుభాకాంక్షలు



భద్రాద్రి కొత్తగూడెం / కొత్తగూడెం / అక్టోబర్ 19 / అక్షరం న్యూస్ –: : చెడు పై సాధించిన విజయానికి ప్రతీకగా జరుపుకునే విజయ దశమి పండుగను ప్రజలంతా సుఖసంతోషాలతో జరుపుకో వాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొతగూడెం ఎంఎల్ఎ కూనంనేని సాంబశివరావు ఆకాంక్షించారు. ఈ సందర్భం గా ఆయన ప్రజలకు దసరా శు భాకాంక్షలు తెలిపారు. దశరా పర్వదినం ప్రతీ ఇంటా ఆనందం ఆయురారోగ్యాలు సిరి సంపదలు నింపాలన్నారు. ప్రజలందరూ ఐఖ్యమత్యంతో సోదరభావంతో ముందుసు సాగాలని పిలుపునిచ్చారు.

చొప్పదండి పట్టణంలో నేడే రాంలీలా కార్యక్రమం



చొప్పదండి /కరీంనగర్,అక్టోబర్ 19 (అక్షరం న్యూస్)

మంగళవారం నిర్వహించనున్న రాంలీలా కార్యక్రమానికి అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని హిందూ ఉత్సవ సమితి సభ్యులు తెలిపారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఢిల్లీ డిఫెన్స్ అకాడమీ చైర్మన్ సతీష్ రెడ్డి,ముఖ్య వక్తగా సామల కిరణ్ లు పాల్గొననున్నట్లు వెల్లడించారు.ఈ సందర్భంగా ఉత్సవ సమితి సభ్యులు మాట్లాడుతూ రామాయణంలోని ఆదర్శాలను, శ్రీరాముని ధర్మనిష్ఠను, సత్యం, న్యాయం, త్యాగం, కర్తవ్యపాలన వంటి గొప్ప విలువలను ప్రజలకు చాటిచెప్పడమే రాంలీలా కార్యక్రమం ప్రధాన ఉద్దేశం. చెడుపై మంచి, అధర్మంపై ధర్మం సాధించిన విజయానికి ప్రతీకగా ఈ కార్యక్రమం నిలుస్తుందని, ముఖ్య వక్త ఇచ్చే సందేశంతో కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా ప్రజల్లో భారతీయ సంస్కృతి, సంప్రదాయాలు, ధార్మిక విలువల పట్ల అవగాహన పెంపొందించడంతో పాటు, యువతలో నైతిక విలువలను బలోపేతం చేసే దిశగా ఈ కార్యక్రమం దోహదపడనున్నట్లు తెలిపారు.కావున ప్రజలు, యువత, ధర్మాభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని రాంలీలా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఉత్సవ సమితి సభ్యులు కోరారు.

ఎన్ టి పి సి రామగుండం లో ఘనంగా ఆయుధ పూజ



జ్యోతి నగర్ ఎన్టిపిసి అక్టోబర్ 19 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

ఉదయం నుంచే పూజారుల వేద మంత్రోచ్చారణల మధ్య యంత్రాలు, వాహనాలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అధికారులు, ఉద్యోగులు, కాంట్రాక్టు కార్మికులు కలిసి ఈ కార్యక్రమాల్లో పాల్గొని పండుగ ఆనందాన్ని పంచుకున్నారు. జనరల్ మేనేజర్లు, ఇతర ఉన్నతాధికారులు, విభాగాధిపతులు పాల్గొని ఉద్యోగులు, కార్మికులను ఉత్సాహపరిచారు. కాంట్రాక్టర్లు సైతం తమ కార్యాలయాల్లో కార్మికులతో కలిసి ఆయుధ పూజలు నిర్వహించారు. పూజల అనంతరం పలుచోట్ల అన్నదాన కార్యక్రమాలు చేపట్టారు.నిరంతర విద్యుత్ ఉత్పత్తి ప్రక్రియలో భారీ యంత్రాల శబ్దాలు, విధుల ఒత్తిడి మధ్య పనిచేసే ఉద్యోగులు, కార్మికులకు ఆయుధ పూజ వేడుకలు ప్రత్యేక ఉత్సాహాన్ని అందించాయి. తమ విధుల్లో నిత్యం ఉపయోగించే యంత్రాలు, పనిముట్లను పూజించడం ద్వారా వాటి ప్రాధాన్యాన్ని గుర్తుచేసుకున్నారు. విజయదశమి సందర్భంగా ప్రతి ఏటా నిర్వహించే ఈ వేడుకలు కార్మికుల్లో ఐక్యతను, సాంస్కృతిక సంప్రదాయాల పట్ల గౌరవాన్ని పెంపొందిస్తున్నాయి.

పేదలకు కల్యాణలక్ష్మి, షాదీముబారక్ కొండంత అండ





- సీఎంఆర్ఎఫ్ ఆపదలో ఉన్న బాధితులకు ఆసరా.
- ఆడబిడ్డల పెళ్లిళ్లు పేద కుటుంబాలకు భారం కావద్దు.
- సీఎంఆర్ఎఫ్ సాయం మరింత సులభతరం చేయాలి.
- సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు.

భద్రాద్రి కొత్తగూడెం / కొత్తగూడెం / అక్టోబర్ 19 / అక్షరం న్యూస్ –: : పేదలకు కల్యాణలక్ష్మి, షాదీముబారక్, సీఎంఆర్ఎఫ్ వంటి పథకాలు నిరుపేద కుటుంబాలకు కొండంత అండగా నిలుస్తున్నాయని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. కొత్తగూడెం క్లబ్‌లో సోమవారం నియోజకవర్గ పరిధిలోని లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి, షాదీముబారక్, ముఖ్యమంత్రి సహాయనిధి (సీఎంఆర్ఎఫ్) చెక్కుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కూనంనేని ముఖ్య అతిథిగా హాజరై లబ్ధిదారులకు చెక్కులు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. పేదింటి ఆడబిడ్డల పెళ్లిళ్లు ఆయా కుటుంబాలకు ఆర్థికంగా భారం కాకూడదనే ఉద్దేశంతోనే ఈ పథకాలు అమలవుతున్నాయని, అర్హులైన ప్రతి ఒక్కరికీ సకాలంలో ఈ సాయం అందేలా అధికారులు బాధ్యతగా వ్యవహరించాలన్నారు. అదేవిధంగా తీవ్రమైన రోగాల బారినపడి వైద్యం చేయించుకోలేక ఇబ్బందులు పడే బాధితులకు సీఎంఆర్ఎఫ్ భరోసానిస్తుందని పేర్కొన్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా కల్యాణలక్ష్మి, షాదీముబారక్ కింద కొత్తగూడెం–34, లక్ష్మీదేవిపల్లి–33, సుజాతనగర్–9 చొప్పున మొత్తం 76 మంది లబ్ధిదారులకు రూ.76,08,816 విలువైన చెక్కులను అందజేసినట్లు తెలిపారు. అలాగే సీఎంఆర్ఎఫ్ కింద నియోజకవర్గ పరిధిలోని 85 మంది బాధితులకు రూ.32,16,500 విలువైన చెక్కులు, ఇతర జిల్లాలకు చెందిన 96 మందికి తన సిఫారసుతో మంజూరైన రూ.38,33,750 చెక్కులను పంపిణీ చేశామన్నారు. మొత్తం 181 మంది లబ్ధిదారులకు రూ.70,49,250 విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందించినట్లు వివరించారు. మేయర్ మూడ్ గణేష్, మార్కెట్ కమిటీ చైర్మన్ లాల్ సింగ్, చైర్మన్ మండే హనుమంతరావు, గ్రంథాలయ చైర్మన్ వీరబాబు, తహసిల్దార్ కృష్ణ ప్రసాద్, కార్పొరేషన్ కమిషనర్ సుజాత, కార్పొరేటర్లు బండి నరసింహా, బోయిన విజయ్ కుమార్, కంచర్ల హిమశ్రీ, దర్గయ్య, యూసుఫ్, దావూద్ తదితరులు పాల్గొన్నారు.



ఊరూరా సంక్షేమ, సామాజిక భవనాలు నిర్మిస్తున్నాం





- ప్రజల సౌకర్యార్థమే భవనాల నిర్మాణం.
- పేదలకుకోసం కమ్యూనిటీ హాళ్ల విస్తరణ.
- ప్రజా అవసరాలకే నిధుల వినియోగం.
- కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు.

భద్రాద్రి కొత్తగూడెం /

పాల్వంచ/ అక్టోబర్ 19 / అక్షరం న్యూస్ –: సమాజంలో ప్రతి ఒక్కరూ అంబేద్కర్ భవన్'ను సద్వినియోగం చేసుకోవాలని, ప్రజా ప్రయోజనాల కోసమే సంక్షేమ భవనాలు, సామాజిక భవనాలు, కమ్యూనిటీ హాళ్ల నిర్మాణాలు చేపడుతున్నామని కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. పాల్వంచ మండల పరిధిలోని లక్ష్మీదేవిపల్లి (ఎస్) గ్రామ పంచాయతీలో గల అంబేద్కర్ భవనానికి అదనపు బ్లాకుల నిర్మాణ పనులకు సోమవారం ఆయన శంకుస్థాపన చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడారు. నియోజకవర్గంలోని ప్రతి పంచాయతీతో పాటు, కార్పొరేషన్ పరిధిలోని అన్ని డివిజన్లలో ప్రజల సౌకర్యార్థం కమ్యూనిటీ హాళ్లు, సామాజిక భవనాలను విస్తృతంగా మంజూరు చేయించి ఒక్కొక్కటిగా ప్రజలకు అందుబాటులోకి తెస్తున్నామని తెలిపారు. సామాజిక కార్యక్రమాలు, సభలు, సమావేశాలు నిర్వహించుకునేందుకు ఈ భవనాలు ఎంతో ఉపయోగపడతాయన్నారు. ప్రభుత్వ నిధులతో చేపడుతున్న ఈ నిర్మాణ పనులను నాణ్యతా ప్రమాణాలతో, నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రజా సమస్యల పరిష్కారంతో పాటు స్థానిక మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యత ఇస్తున్నామని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి శాఖ సాబీర్ పాషా, మేయర్ మూడ్ గణేష్, సర్పంచ్ భూక్యా మంజుల, కార్పొరేటర్ గుర్రం వెంకటేశ్వర్లు, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు వీసంశెట్టి పూర్ణచంద్రరావు, అంబేద్కర్ భవన్ నిర్మాణ కమిటీ సభ్యులు కాల్వ భాస్కర్, ప్రకాష్, దాసరి నాగేశ్వరరావు, కొత్తపల్లి సోమయ్య, దండోరా శ్రీను, కత్తి శ్రీను, రాంబాబు సీపీఐ నాయకులు ఇట్టి వెంకట్రావు, ఆలపాటి ప్రసాద్, నామ నవీన్, పండు, ఎరుకుల వెంకటేశ్వర్లు, విజయ్, ఎంపిడిఓ, పంచాయతీరాజ్ శాఖ డి ఈ, ఏ ఈ వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ప్రకృతి వనరులను పొదుపుగా వినియోగించుకోవాలి

- దసరా వేడుకల్లో మంత్రి శ్రీధర్‌బాబు



జ్యోతినగర్, ఎన్టీపీసీ అక్టోబర్ 19 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్: ప్రపంచవ్యాప్తంగా ఎల్‌నినో ప్రభావం కొనసాగుతున్న నేపథ్యంలో వాతావరణ పరిస్థితులను అర్థం చేసుకుని ప్రకృతి వనరులను పొదుపుగా వినియోగించుకోవాలని రాష్ట్ర మంత్రి శ్రీధర్‌బాబు సూచించారు. గోదావరిఖనిలోని జవహర్‌లాల్ నెహ్రూ స్టేడియంలో సోమవారం రాత్రి నిర్వహించిన దసరా వేడుకల్లో ఆయన పాల్గొని మాట్లాడారు.వాతావరణ మార్పుల ప్రభావాన్ని దృష్టిలో ఉంచుకుని భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా జీవన విధానాలను మార్చుకోవాల్సిన అవసరం ఉందన్నారు. సింగరేణి కార్మికుల సంక్షేమానికి తమ ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపడుతోందని తెలిపారు.రామగుండంలో 800 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి కేంద్రం ఏర్పాటుపై ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్ ఠాకూర్ నిరంతరం తనను అడుగుతుంటారని మంత్రి పేర్కొన్నారు. ఆయన కృషి ఫలితంగా ఈ విద్యుత్ కేంద్రానికి త్వరలోనే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క శంకుస్థాపన చేయనున్నట్లు వెల్లడించారు.దసరా వేడుకల్లో పాల్గొన్న కళాకారులకు శుభాకాంక్షలు తెలిపిన మంత్రి, శివారెడ్డి, శ్రవణ్, సంపూర్ణేష్‌బాబుతో పాటు మహిళా కళాకారులు తెలంగాణలో తమ ప్రతిభతో రాణిస్తున్నారని ప్రశంసించారు. సింగరేణి కార్మికుల పిల్లలకు ఎదురవుతున్న మారుపేర్ల సమస్యను పరిష్కరించాలని సూచించారు.రామగుండం నగర మేయర్ మహంకాళి స్వామి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్ ఠాకూర్, పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా, మున్సిపల్ ప్రత్యేక అధికారి అరుణశ్రీ, సింగరేణి రామగుండం ఏరియా జనరల్ మేనేజర్ డి.లలిత్ కుమార్, అనిత లలిత్ కుమార్, మనాలి ఠాకూర్, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముస్తఫా, బొంతల రాజేష్ తదితరులు పాల్గొన్నారు. జబర్దస్త్ కళాకారులు వినోద్, నవీన్, కొమురక్క తదితరుల హాస్య ప్రదర్శనలు ప్రేక్షకులను అలరించాయి. సినీ, టీవీ కళాకారుల సందడి మధ్య దసరా వేడుకలు వైభవంగా జరిగాయి.

జర్నలిస్టులపై దాడి ఆరోపణలపై సమగ్ర విచారణ జరపాలి



కరీంనగర్/ హుజూరాబాద్/ అక్టోబర్ 19/ అక్షరం న్యూస్: గంభీరావుపేట పోలీస్‌స్టేషన్ పరిధిలో జర్నలిస్టులు పోతూరి శేఖర్, రాతిపల్లి సంపత్‌లపై థర్డ్ డిగ్రీ ప్రయోగించారనే ఆరోపణలపై సమగ్ర విచారణ జరిపి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని టీఎంఎస్‌పీజేఏ రాష్ట్ర అధ్యక్షుడు కుడుతాడి బాపురావు డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం జిల్లా ఎస్పీ మహేష్ బి.గితేకు వినతిపత్రం అందజేశారు.జర్నలిస్టుల వాంగ్మూలాలు, వైద్య నివేదికలు, ఇతర ఆధారాలను పరిశీలించి నిష్పక్షపాతంగా విచారణ చేపట్టాలని కోరారు. ఆరోపణలు ఎదుర్కొంటున్న ఎస్ఐ శ్రీకాంత్‌ను సస్పెండ్ చేయడాన్ని స్వాగతిస్తున్నామని, విచారణలో తేలిన వాస్తవాల ఆధారంగా బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. జర్నలిస్టులు స్వేచ్ఛగా విధులు నిర్వహించేలా రక్షణ కల్పించాలని విజ్ఞప్తి చేశారు. విచారణ అనంతరం సంబంధిత వ్యక్తులపై చర్యలు తీసుకుంటామని ఎస్పీ హామీ ఇచ్చినట్లు బాపురావు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడబ్ల్యూజేఎఫ్ నాయకులు, జర్నలిస్టులు పాల్గొన్నారు.

సీఐటీయూ పోరాటంతో కార్మికులకు సౌంతిల్లు సాధ్యమైతే ఆరోపణలు ఎందుకు: తుమ్మల రాజారెడ్డి



జ్యోతినగర్, ఎన్టీపీసీ అక్టోబర్ 19 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

సింగరేణి కార్మికులకు సొంతింటి కలను సాకారం చేసేందుకు సీఐటీయూ చేస్తున్న పోరాటానికి ప్రజాదరణ పెరుగుతుండటాన్ని జీర్ణించుకోలేక కొందరు సోషల్ మీడియాలో నిరాధార ఆరోపణలు చేస్తున్నారని సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తుమ్మల రాజారెడ్డి ఆరోపించారు. తప్పుడు పోస్టులు సృష్టించి వాటిని ఫార్వర్డ్ చేస్తున్న వారిపై పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు, అవసరమైతే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.ఆదివారం సిఐటియు కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, కేటీఆర్ పర్యటన నేపథ్యంలో గత, ప్రస్తుత ప్రభుత్వాల్లో కార్మికులకు జరిగిన నష్టాలపై ప్రశ్నించగా తనపై వ్యక్తిగత దూషణలకు దిగడం దురుద్దేశపూర్వక చర్య అని అన్నారు. సీఐటీయూ ఎప్పుడూ ఇతరుల పోస్టులను ఆధారంగా చేసుకోకుండా తన సొంత ప్రకటనల ద్వారానే కార్మికులను చైతన్యపరుస్తుందని చెప్పారు.సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం చేస్తున్న వారు సమయం, తేదీ నిర్ణయిస్తే బహిరంగ చర్చకు తాము సిద్ధమని, తమ ఆస్తులపై కూడా కార్మికుల సమక్షంలో చర్చించేందుకు వెనుకాడబోమని సవాల్ విసిరారు. సింగరేణి కార్మికులకు సొంతింటి సాధనపై అధికారులకు, రాజకీయ నాయకులకు నిరంతరం అవగాహన కల్పిస్తున్న ఫలితంగానే ప్రభుత్వం ఆ దిశగా స్పందించడం ప్రారంభించిందని పేర్కొన్నారు.తమ స్వగ్రామం పన్నూరులో 12.5 ఎకరాల భూమిని దళితులకు పంచినచరిత్ర తమదేనని గుర్తుచేశారు. యూనియన్‌లో చేరుతున్న యువ కార్యకర్తలను చూసి కొందరు తప్పుడు ప్రచారం చేస్తున్నారని, నిజాయితీగా పనిచేస్తున్న కార్యకర్తలు ఇతర యూనియన్లకు వెళ్లారన్న ప్రచారాన్ని ఆధారాలతో నిరూపించాలని డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో ఆర్జీ-1 కార్యదర్శి మెండె శ్రీనివాస్, ఆరేపల్లి రాజమౌళి, జంగపల్లి మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

భట్టి విక్రమార్క కు విజయదశమి శుభాకాంక్షలు తెలిపిన మున్సిపల్ చైర్ పర్సన్ కాపా చంద్రకళ మురళీకృష్ణ

- **20 వార్డు కౌన్సిలర్ ఉండ్రు వరలక్ష్మి శ్యాంబాబు**



ఖమ్మం/వైరా టౌన్ అక్టోబర్ 19 (అక్షరం న్యూస్)

వైరా పట్టణంలో వివిధ కార్యక్రమాల్లో పాల్గొనడానికి విచ్చేసిన రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కను స్థానిక శాసనసభ్యులు మాలోతు రామదాసు నాయక్ ను మర్యాదపూర్వకంగా మున్సిపల్ చైర్పర్సన్ డాక్టర్ కాపా చంద్రకళ మురళీకృష్ణ 20 వార్డు కౌన్సిలర్ ఉండ్రు వరలక్ష్మి శ్యాంబాబు కలిసి విజయదశమి శుభాకాంక్షలు తెలియజేశారు. భట్టి విక్రమార్క యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. శుభాకాంక్షలు తెలియజేశారు. భట్టి విక్రమార్కని శాలువా కప్పి ఘనంగా సన్మానించారు.

గ్రామీణ రోడ్ల అనుసంధానం, అభివృద్ధే ధ్యేయం

- పల్లెలకు మౌలిక వసతుల కల్పనలో రాజీపడేదిలేదు.
- రూ.10 కోట్లతో రేగళ్ల - కరకవాగు బిటి రోడ్డును నిర్మిస్తున్నాం.
- గతంలో ఎన్నడూ లేని రీతిలో నియోజకవర్గ అభివృద్ధి.
- నాణ్యతతో గడువులోగా రోడ్డు నిర్మాణం పూర్తి చేయాలి.
- కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు.
- రేగళ్ల - కరకవాగు రోడ్డు నిర్మాణం పనులను పరిశీలించిన ఎమ్మెల్యే.



భద్రాద్రి కొత్తగూడెం/

లక్ష్మీదేవిపల్లి / అక్టోబర్ 19 / అక్షరం న్యూస్ –: గ్రామీణ రోడ్ల అనుసంధానం, అభివృద్ధే ధ్యేయంగా నియోజకవర్గంలో రవాణా వ్యవస్థను సమగ్రంగా తీర్చిదిద్దుతున్నామని కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. తాను ప్రత్యేక చొరవతో మంజూరు చేయించిన లక్ష్మీదేవిపల్లి – పాల్వంచ మండలాలను అనుసంధానించే 5 కిలోమీటర్ల మేర బిటి రోడ్డు నిర్మాణ పనులను సోమవారం ఆయన క్షేత్రస్థాయిలో పరిశీలించారు. రేగళ్ల నుంచి పెద్దతండా, ఉయ్యాల బాడవ, హరియతండా, గేట్ తండా మీదుగా కరకవాగు వరకు రూ. 10 కోట్ల వ్యయంతో సాగుతున్న పనుల పురోగతిపై సంబంధిత శాఖల అధికారులతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నామని పేర్కొన్నారు. మారుమూల గిరిజన గూడేలు, తండాలను ప్రధాన రహదారులతో అనుసంధానం చేయడం ద్వారా రాకపోకల ఇబ్బందులు తొలగిపోతాయన్నారు. గతంలో ఎన్నడూ లేనివిధంగా నియోజకవర్గంలో పల్లె బాటలను వేగవంతంగా అభివృద్ధి చేస్తున్నామని స్పష్టం చేశారు. నిర్మాణ పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని, నిర్ణీత గడువులోగా పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తేవాలని ఆదేశించారు. ప్రజలకు రవాణా ఇబ్బందులు లేకుండా చూడటమే లక్ష్యమని తెలిపారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, మేయర్ మూడ్ గణేష్, తహసీల్దార్ సరితా, ఎంపిడివో సుస్మిత, అధికారులు రఘురామయ్య, స్థానిక నాయకులు, సర్పంచులు దీటి లక్ష్మీపతి, కంటెం శ్రీనివాస్, దారా శ్రీనివాస్, జర్పుల ఉపేందర్, తాటి లక్ష్మణ్, రాంబాబు, బాలాజీ, రమేష్, హత్తిరామ్, పూర్ణ, రాంబాబు, కంటెం శ్రీను, రామన్న, వీరబాబు, మాధవరావు, ఎస్ కె నాణ్య, ఓంజీ, బానోత్ శ్రీను తదితరులు పాల్గొన్నారు.

చెరువుల ఆక్రమణలపై ఉక్కుపాదం





- కబ్జాకు పాల్పడితే ఎంతటివారైనా ఉపేక్షించం.
- రెవెన్యూ, ఇరిగేషన్ శాఖలు సత్వరమే సర్వే చేపట్టి నివేదిక ఇవ్వాలి.
- సహజ జల వనరుల పరిరక్షణే లక్ష్యంగా కార్యాచరణ.
- నియోజకవర్గంలో విద్యాభివృద్ధికి పెద్దపీట వేస్తున్నాం.
- కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు.

భద్రాద్రి కొత్తగూడెం /

సుజాతనగర్ / అక్టోబర్ 19 / అక్షరం న్యూస్ –: చెరువుల ఆక్రమణలపై ఉక్కుపాదం మోపుతామని, కబ్జాలకు పాల్పడితే ఎంతటివారైనా ఉపేక్షించే ప్రసక్తే లేదని కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు హెచ్చరించారు. సుజాతనగర్ మండల పరిధిలోని సర్వారం – కోయగూడెం ఆశ్రమ ఉన్నత పాఠశాలలో రూ. 2 కోట్ల నిధులతో నిర్మించనున్న డార్మిటరీ బ్లాక్, కిచెన్ షెడ్ పనులకు ఆయన సోమవారం శంకుస్థాపన చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన శంకుస్థాపన సభలో ఆయన మాట్లాడుతూ.. ప్రజలకు, రైతులకు జీవనాధారమైన సహజ జల వనరులు, చెరువు భూములను కొందరు స్వార్థ ప్రయోజనాల కోసం దర్జాగా ఆక్రమించుకోవడం గర్హనీయమన్నారు. నియోజకవర్గంలో ఆక్రమణలకు గురైన చెరువుల భూములను గుర్తించేందుకు రెవెన్యూ, ఇరిగేషన్ శాఖల అధికారులు సంయుక్తంగా క్షేత్రస్థాయి సమగ్ర సర్వే నిర్వహించి నివేదిక అందజేయాలని ఆదేశించారు. ప్రతి చెరువుకు పక్కాగా హద్దులు నిర్ణయించి, కబ్జాలను తొలగించి జల వనరులను కాపాడేందుకు ప్రత్యేక కార్యాచరణ అమలు చేస్తామన్నారు. చెరువుల పరిరక్షణలో నిర్లక్ష్యం వహిస్తే అధికారులపై కూడా చర్యలు తప్పవని స్పష్టం చేశారు. నియోజకవర్గంలో విద్యాభివృద్ధికి, విద్యావ్యాప్తికి పెద్దపీట వేస్తున్నామని, ప్రభుత్వ విద్యాసంస్థల్లో నెలకొన్న సమస్యలను గుర్తించి వారి పరిస్కారంకోసం కృషిచేస్తున్నామన్నారు. సుజాతనగర్ మండలానికి ఇంటర్ వరకు తెలంగాణ పబ్లిక్ స్కూల్ మంజూరు చేయించడం జారింది గుర్తుచేశారు. సర్వారం – కోయగూడెం ఆశ్రమ పాఠశాల అభివృద్ధి పనులను నాణ్యతా ప్రమాణాలతో వేగంగా పూర్తి చేసి విద్యార్థులకు అందుబాటులోకి తేవాలని సూచించారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, కొత్తగూడెం కార్పొరేషన్ మేయర్ మేయర్ మూడ్ గణేష్, మార్కెట్ కమిటీ చైర్మన్ లాల్ సింగ్, సొసైటీ చైర్మన్ మండే హన్మంతరావు, తహసీల్దార్ కృష్ణ ప్రసాద్, ఎంపిడివో భారతి, ఐటిడీఏ ఈఈ మధుకర్, ఏఈ శ్రీకాంత్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు శంకర్, సర్పంచ్ రామనాధం, నాయకులు భూక్య దస్రు, సిపిఐ మిత్రపక్షల నాయకులు కోమరి హన్మంతరావు, జక్కుల రాములు, ధర్మారావు తదితరులు పాల్గొన్నారు.

లీలా సుందరయ్య నగర్ లో మహా అన్నదానం..



ఖమ్మం/ వైరా టౌన్ అక్టోబర్ 19 (అక్షరం న్యూస్)

ఖమ్మం జిల్లా వైరా పట్టణ పరిధిలోని 9వ వార్డు లీలా సుందరయ్య నగర్ లో శ్రీ దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు లో భాగంగా శ్రీదేవి శరన్నవరాత్రి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో అమ్మవారిని సుందరంగా అలంకరించడంతో దుర్గాదేవి అవతారంలో అమ్మవారు దర్శనం ఇచ్చారు. భవాని మాల ధరించిన మాతలు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారికి ధూపం వేస్తున్న సమయంలో మాతలపై అమ్మవారు పూనుకోవడంతో భక్తులు ఆశ్చర్యపోయారు. అమ్మవారు పూనుకున్న మాతని భక్తులు అడుగుతూ మేమంతా అంతా కరెక్టుగా చేసామా ఏమైనా తప్పు చేశామా అని అడిగారు. అమ్మవారు పూనుకున్న మాత నాకు అంత మంచిగా చేశారని చెప్పి శాంతించడంతో భక్తులందరూ ఆనందం వ్యక్తం చేసి అమ్మవారిని దర్శించుకున్నారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. అనంతరం మహా అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ మహా అన్నప్రసాదాన్ని భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో విగ్రహ దాత పుట్ట వెంకటేశ్వరరావు, చీరలదాత దోనేపూడి సురేందర్ మెరుగు హరికృష్ణ, గోసు రమేష్, మోడేపల్లి అప్పారావు, కొంగర రామకృష్ణ, సంపసాల వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

జిల్లా ప్రజలకువిజయదశమి శుభాకాంక్షలు

- **జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు అడపా అనిల్ చౌదరి**



ఖమ్మం /తల్లాడ అక్టోబర్ 19(అక్షరం న్యూస్)

చెడుపై మంచి, అధర్మంపై ధర్మం సాధించిన విజయానికి ప్రతీకగా జరుపుకునే విజయదశమి పర్వదినాన్ని పురస్కరించుకుని .. సత్తుపల్లి శాసనసభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్, నూతనకల్ గ్రామ, తల్లాడ మండల, ఖమ్మం జిల్లా ప్రజలకు కాంగ్రెస్ పార్టీ నాయకులకు కార్యకర్తలకు అభిమానులకు ప్రజలకు విజయదశమి శుభాకాంక్షలు జిల్లా కాంగ్రెస్ పార్టీ యువజన నాయకులు అడపా అనిల్ చౌదరి తెలియజేశారు.ఈ విజయదశమి ప్రతి ఒక్కరి జీవితాల్లో నూతన వెలుగులు నింపాలని, ప్రజలందరూ ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు, అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. అమ్మవారి ఆశీస్సులతో ప్రతి కుటుంబంలో ఆనందం వెల్లివిరియాలని, సమాజంలో శాంతి, సామరస్యం, సౌభ్రాతృత్వం పరిఢవిల్లాలని పేర్కొన్నారు.చెడుపై మంచి సాధించిన విజయానికి విజయదశమి నిదర్శనమని, ప్రతి ఒక్కరూ ధర్మమార్గంలో పయనిస్తూ సమాజ అభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు.విజయదశమి ప్రజల జీవితాల్లో విజయాలు, సరికొత్త ఆశలు, అభివృద్ధికి నాంది కావాలని వారు ఆకాంక్షించారు.:–సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ నాయకత్వంలో నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని, ప్రజల జీవితాల్లో సంతోషం వెల్లివిరియాలని కోరుకుంటూ మరోసారి నియోజకవర్గ ప్రజలందరికీ విజయదశమి పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

తల్లాడ బతుకమ్మ వేడుకల్లో ఎమ్మెల్యే మట్టా రాగమయి సందడి..

- మహిళలతో కలిసి బతుకమ్మ ఆడిన సత్తుపల్లి ఎమ్మెల్యే
- తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు బతుకమ్మ ప్రతీక: మట్టా రాగమయి



ఖమ్మం/తల్లాడ అక్టోబర్ 19 (అక్షరం న్యూస్)

తల్లాడ మండల మల్లారం రోడ్డులో గల బొడ్డు నరసింహులు ప్రాంగణంలో మాజీ సర్పంచ్ బొడ్డు శ్రీలత ఆధ్వర్యంలో బతుకమ్మ వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ వేడుకలకు సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ ముఖ్య అతిథిగా హాజరై మహిళలతో కలిసి బతుకమ్మ సంబరాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బతుకమ్మ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక అని, ఆడబిడ్డల ఐక్యతకు, ఆత్మగౌరవానికి ప్రతిరూపమని అన్నారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను భావితరాలకు అందించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, బతుకమ్మ పండుగను ఐకమత్యంతో, ఆనందోత్సాహాల మధ్య జరుపుకోవాలని పిలుపునిచ్చారు. రంగురంగుల పూలతో అందంగా పేర్చిన బతుకమ్మలతో మహిళలు పాటలు పాడుతూ, ఆటలు ఆడుతూ సందడి చేయడంతో ప్రాంగణమంతా పండుగ శోభను సంతరించుకుంది. ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ మహిళలతో కలిసి వేడుకల్లో పాల్గొనడంతో సంబరాలు మరింత ఉత్సాహంగా సాగాయి. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో బతుకమ్మ కమిటీ సభ్యులు మొక్క వెంకటలక్ష్మి, మొక్క శంకరీ,మొక్క సీత ప్రత్యేక చొరవ చూపారు. వారి సమన్వయంతో వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ మండల అధ్యక్షులు గొడుగునూరు లక్ష్మారెడ్డి, కాంగ్రెస్ నాయకులు బొడ్డు వెంకటేశ్వర్లు, పి. నాగేశ్వరావు (108), బొడ్డు రామ లక్ష్మణ్, బొడ్డు చిన్న నరసింహులు, ధూపాటి. శ్రీనివాసరాజు తదితరులు పాల్గొన్నారు

బతుకమ్మ సంబరాల్లో మహిళలకు బహుమతులు

- బహుమతులు అందజేసిన సామాజిక కార్యకర్త పొన్నాల నాగరాజు



జనగామ జిల్లా/రఘునాథపల్లి/(అక్షరం న్యూస్) అక్టోబర్ 19:

తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగ విశిష్టతను భావితరాలకు అందించాలని సామాజిక కార్యకర్త పొన్నాల నాగరాజు కోరారు. ఎంతగా సాంకేతికత పెరిగినా, ఆధునికత పేరుతో ఎన్ని మార్పులు వచ్చినా తెలంగాణ సాంస్కృతిక అస్తిత్వానికి ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగ వైభవాన్ని మరింత పెంపొందించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.రఘునాథపల్లి మండలం మండలగూడెం గ్రామంలో ఘనంగా నిర్వహించిన బతుకమ్మ వేడుకల్లో ఆయన పాల్గొని, ఉత్తమంగా బతుకమ్మలను పేర్చిన మహిళలకు బహుమతులు అందజేశారు. మొత్తం 20 మంది మహిళలకు చీరలు, షీల్డులు, ప్రశంసాపత్రాలను అందించి అభినందించారు. బతుకమ్మ పండుగ పట్ల మహిళల్లో మరింత ఉత్సాహం, ఆసక్తి పెంపొందించడంతోపాటు గ్రామంలో సంస్కృతి, సంప్రదాయాలను కాపాడాలనే లక్ష్యంతో గత 14 సంవత్సరాలుగా ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు నాగరాజు తెలిపారు. చిన్నతనంలోనే తల్లిని కోల్పోయి ఎన్నో కష్టాలను అధిగమిస్తూ ఎదిగి, గత 14 సంవత్సరాలుగా గ్రామాభివృద్ధికి, సామాజిక సేవకు కృషి చేస్తున్న పొన్నాల నాగరాజు సేవలు అభినందనీయమని గ్రామ సర్పంచ్ డ్యాగల రాజశేఖర్‌తోపాటు గ్రామస్థులు కొనియాడారు.బహుమతి విజేతలు ప్రథమ బహుమతులను మడికంటి అరుణ, ఆకుల చంద్రకళ, చిలుపూరి కావేరి, బోనాసి అరుణ, పల్లపు లాస్య; ద్వితీయ బహుమతులను బోనాసి స్నేహ, పల్లపు పద్మ, గాదె సిద్ధేంకీ వసంత, పెసరు ప్రేమలత, బయోజు ఉమ; తృతీయ బహుమతులను పుప్పాల రమాదేవి, ఉత్తేపు ఉమారాణి, తాళ్లపల్లి జ్యోతి, గాదె సిద్ధేంకీ హరిత, మద్దెల సురేఖ గెలుచుకున్నారు. ఉత్తమ గాయనులుగా కొట్టే వెంకటమ్మ, సిద్ధేంకీ మల్లమ్మ, డ్యాగల దేవేంద్ర, గానిపాక యాదలక్ష్మి, మద్దెల బాలమణి బహుమతులు అందుకున్నారు. ఈవేడుకల్లో పెద్ద సంఖ్యలో మహిళలు, యువకులు, గ్రామస్థులు పాల్గొని బతుకమ్మ సంబరాలను ఉత్సాహంగా జరుపుకున్నారు.

తల్లాడ చెక్ పోస్ట్ ను తనిఖీచేసిన విజిలెన్స్ సభ్యులు..



ఖమ్మం/తల్లాడ అక్టోబర్ 19 (అక్షరం న్యూస్)

తల్లాడ వ్యవసాయ మార్కెట్ చెక్ పోస్ట్ ను వైరా వ్యవసాయ మార్కెట్ విజిలెన్స్ సభ్యులు నరేష్ కుమార్, వెంకటేశ్వర్లు సోమవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా నవీన్ కుమార్ మాట్లాడుతూ వ్యవసాయ ఉత్పత్తులైన ధాన్యం, పత్తి, మిర్చి మద్దతు ధరలను అనుసరించి మార్కెట్ ఫీజు వసూలు చేయాలని సూచించారు. మిర్చి పంటకు కూడా ప్రస్తుతం మార్కెట్లో నమోదవుతున్న ధరల ప్రకారం ఫీజు వసూలు చేయాలన్నారు. ఎవరైనా లైసెన్స్ లేకుండా వ్యాపారం చేపడితే మార్కెట్ చట్టం ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. ఈ సందర్భంగా సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో నాగభూషణం, పాషా ఉన్నారు.

అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు అందిస్తాం..

- చివరి లబ్ధిదారుడి వరకు ఇందిరమ్మ ఇళ్ల పంపిణీ.. ఇదే ప్రజా ప్రభుత్వ లక్ష్యం...
- ఆర్థిక ఇబ్బందులెదురైనా సంక్షేమ పథకాల అమలు ఆగదు

ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ అక్టోబర్ 19 (అక్షరం న్యూస్)

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో నిరంతరాయంగా ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంపాలేరు నియోజకవర్గం కూసుమంచిలో రెండో విడత ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాల పంపిణీకి శ్రీకారం చుట్టిన మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిరాష్ట్ర ప్రజలందరికీ దసరా పండుగ శుభాకాంక్షలు తెలిపిన శీనన్నఖమ్మం:తెలంగాణలో అర్హులైన ప్రతి పేద కుటుంబానికి సొంతింటి కలను సాకారం చేయడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల పథకం నిరంతరాయంగా కొనసాగుతుందని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. కులం, మతం, రాజకీయాలకు అతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇల్లు అందించే బాధ్యతను ప్రభుత్వం తీసుకుందని, చివరి అర్హుడైన లబ్ధిదారుడికి కూడా న్యాయం జరిగే వరకు ఈ ప్రక్రియ కొనసాగుతుందని ఆయన పేర్కొన్నారు.దసరా పండుగను పురస్కరించుకొని తన సొంత నియోజకవర్గమైన పాలేరులోని కూసుమంచి క్యాంపు కార్యాలయంలో సోమవారం కూసుమంచి మండలానికి చెందిన రెండో విడత ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు మంత్రి మంజూరు పత్రాలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. పేదల సొంతింటి కలను నిజం చేయాలన్న సంకల్పంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని అత్యంత ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తోందన్నారు. ఎన్నికల సమయంలో ఆకర్షణీయమైన ప్రకటనలు, ఆచరణ సాధ్యం కాని హామీలతో ప్రజలను మభ్యపెట్టిన గత ప్రభుత్వాల తరహాలో కాకుండా, ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ పేదల జీవితాల్లో వెలుగులు నింపడమే ప్రజా ప్రభుత్వ విధానమని తెలిపారు.



రాష్ట్రవ్యాప్తంగా లక్షలాది ఇళ్ల నిర్మాణానికి ప్రభుత్వం శ్రీకారం

రాష్ట్రవ్యాప్తంగా మొదటి విడతలో 4.50 లక్షల ఇళ్లు, రెండో విడతలో 2.50 లక్షల ఇళ్లు మంజూరు చేయడంతో పాటు, హైదరాబాద్‌లో లక్ష ఇళ్ల నిర్మాణానికి ప్రభుత్వం చర్యలు చేపట్టిందని మంత్రి తెలిపారు. నగరంలో ఇందిరమ్మ టవర్స్ నిర్మాణ పనులు సైతం ప్రారంభించామని చెప్పారు. గ్రామీణ ప్రాంతాలతో పాటు తండాల్లో నివసించే అర్హులైన పేద కుటుంబాలకు కూడా విడతలవారీగా ఇళ్లు మంజూరు చేస్తున్నామని వివరించారు.ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా సుమారు 2.30 లక్షల నుంచి 2.40 లక్షల వరకు ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు పూర్తయ్యాయని తెలిపారు. ఆర్థికపరమైన సవాళ్లు ఉన్నప్పటికీ పేదల సంక్షేమం విషయంలో ప్రభుత్వం వెనుకడుగు వేయబోదని మంత్రి స్పష్టం చేశారు. మూడో, నాలుగో విడతల్లోనూ అర్హులైన కుటుంబాలకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తామని, ఎన్ని విడతలు అవసరమైనా పేదల సొంతింటి కలను నెరవేర్చేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉంటుందని భరోసా ఇచ్చారు.

పక్షపాతం లేకుండా పారదర్శకతకు పెద్ద పీట

ఇందిరమ్మ ఇళ్ల ఎంపిక, మంజూరులో ఎలాంటి పక్షపాతానికి తావులేకుండా పారదర్శకతకు పెద్దపీట వేస్తున్నామని మంత్రి తెలిపారు. ప్రతిపక్ష ఎమ్మెల్యేలు ప్రాతినిధ్యం వహిస్తున్న నియోజకవర్గాల్లోనూ అర్హులైన లబ్ధిదారులకు ఇళ్లు మంజూరు చేస్తున్నామని చెప్పారు. పేదరికమే ప్రామాణికంగా అర్హులను గుర్తించి, ప్రభుత్వ సంక్షేమ ఫలాలు చివరి వ్యక్తి వరకు చేరేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు.

సంక్షేమమే లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం

ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరిచేందుకు ప్రభుత్వం పలు సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని మంత్రి వివరించారు. సన్నబియ్యం పంపిణీ, కొత్త రేషన్ కార్డులు, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, రైతు భరోసా, రైతు రుణమాఫీ, రైతు బీమా వంటి పథకాల ద్వారా పేదలు, రైతులకు అండగా నిలుస్తున్నామని తెలిపారు.ఈ సందర్భంగా రాష్ట్ర ప్రజలందరికీ మంత్రి దసరా పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో...లి అదనపు కలెక్టర్ పి. శ్రీనివాసరెడ్డి, హౌసింగ్ పీడీ భూక్యా శ్రీనివాస్, కూసుమంచి మండల ఎంపీడీవో జశ్వంత్ కుమార్, తహసీల్దార్ సైదులు, హౌసింగ్ డీఈ, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

వైరా మండలాన్ని కరువు మండలంగా ప్రకటించాలి ..

- సిపిఐ(ఎం) వైరా డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం
- వైరా మున్సిపాలిటీ పరిధిలో విలీనమైన గ్రామాతోపాటు పట్టణ పేదలకు ఉపాధి పని కల్పించాలి..
- 14 రకాల నిత్యావసర వస్తువులు చౌక దుకాణాల ద్వారా పేదలకు పంపిణీ చేయాలి..
- ప్రజావాణిలో స్థానిక తహసీల్దార్ సిహెచ్ సురేష్ బాబుకు వినతి ..

ఖమ్మం/ వైరా టౌన్ అక్టోబర్ 19 (అక్షరం న్యూస్)

వైరా మండలాన్ని కరువు మండలంగా ప్రకటించాలని సోమవారం ప్రజావాణిలో స్థానిక తహసీల్దార్ సిహెచ్ సురేష్ బాబుకు తెలంగాణ రైతు సంఘం వినతి పత్రం ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా సిపిఐ(ఎం) వైరా డివిజన్ఫ్ కార్యదర్శి భూక్యా వీరభద్రం మాట్లాడుతూ వైరా సాగనీటి ప్రాజెక్టును దృష్టిలో పెట్టుకొని వైరా కరువు మండలంగా ప్రకటించకపోవడం బాధాకరం అన్నార్ను ఖరీఫ్ సీజన్ లో వర్షాలు పడక పోవడంతో వైరా మండలంలోని నల్ల చెరువు (సోమవరం) నిండక దాదాపు 100 ఎకరాల భూమిలో వరి పంట వేయలేదని, దీంతోపాటు వైరా ప్రాజెక్టు నుండి సాగునీరు వస్తుందా రాదా అనే సందేహంతో ప్రాజెక్టు రైతులు వరి విత్తనాలు ఆగస్టు చివర నుంచి సెప్టెంబర్ 15 దాకా చల్లుకున్నారని, ఆలస్యం అయినా సన్న రకాలకు బోనస్ వస్తుందని రైతులంతా సన్న రకాలు చల్లడం వలన చివర భూములకు నీరు అందక చివరకు పూర్తిస్థాయిలో పంట చేతికి వచ్చే అవకాశం లేదని, దీనివలన ప్రాజెక్టు రైతులకు వందల ఎకరాల పంట నష్టం జరుగుతుందని, దీర్ఘకాలంలో జరిగే నష్టాన్ని అంచనా వేయకుండా, సాగునీటి అవకాశం ఉందని పైపైన చూచి వైరా మండలాన్ని కరువు మండలంగా ప్రకటించకపోవడం సరైనది కాదని అన్నార్ను వర్షాలు లేక కలుపులు ఎక్కువగా రావడం వలన కలుపు మందులు కొట్టి పెట్టుబడి కూడా బాగా పెరిగిందని, అందువలన రెవెన్యూ, వ్యవసాయ అధికారులు పూర్తిస్థాయిలో చివర భూముల వరకు సమగ్ర పరిశీలన చేసి పంట నష్టాన్ని అంచనా వేసి రైతులను ఆదుకోవాలని, అదే విధంగా ఈ ఖరిఫ్ లోనేకాదు ఈ కరువు ప్రభావం వ్యవసాయం, పేద ప్రజలపై ఎక్కువగా ఉంటుందని ప్రభుత్వమే లెక్కలు చెబుతుందని, అందువలన వైరా మున్సిపాలిటీలో వీలినమైన గ్రామాలతో పాటు పేదలకు ఉపాధి పని కల్పించాలని, అలాగే రాష్ట్ర ప్రభుత్వం పేదలకు 14 రకాల నిత్యవసర వస్తువులను అందించాలని అన్నార్నుఈ కార్యక్రమంలో సిపిఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు సుంకర సుధాకర్, డివిజన్ కమిటీ సభ్యులు తూము సుధాకర్, తెలంగాణ రైతు సంఘం పట్టణ కార్యదర్శి కొంగర సుధాకర్, నాయకులు పైడిపల్లి సాంబశివరావు గుడిమెట్ల రజిత, బాజోజు రమణ, కిలారి శ్రీనివాసరావు, ఎస్.కె నాగుల్ పాషా, కారుమంచి జయరాజు, ముత్తమాల విజయరాజు, వెదుల పుల్లయ్య, రుద్రాక్షల వెంకటాచారి తదితరులు పాల్గొన్నారు.



ఖమ్మం పోలీస్ కమిషనర్ కు దసరా శుభాకాంక్షలు తెలిపిన నారపోగు వెంకటేశ్వర్లు..



ఖమ్మం/ తల్లాడ అక్టోబర్ 19 (అక్షరం న్యూస్)

ఖమ్మం జిల్లా పోలీస్ కమిషనర్ సునీల్ దత్ కు తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ రాష్ట్ర ఎస్సీ విభాగం వైస్ చైర్మన్, జిల్లా వాసి నారపోగు వెంకటేశ్వర్లు శుభాకాంక్షలు తెలిపారు. సోమవారం ఖమ్మం సీపీ కార్యాలయంలో ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి ప్రత్యేక దసరా శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణలో సేవలందిస్తున్న సీపీని మర్యాదపూర్వకంగా కలిసినట్లు వెల్లడించారు. అనంతరం ఇరువురు కొద్దిసేపు చర్చించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట తీగల నాగరాజు ఉన్నారు.

విజయానికి ప్రతీకగా మహిషాసుర మర్దిని అమ్మవారిని కొలుస్తారు..

- మున్సిపాలిటీ వైస్ చైర్మన్ కట్ల సంతోష్



ఖమ్మం/ వైరా టౌన్ అక్టోబర్ 19 (అక్షరం న్యూస్)

వైరా మున్సిపాలిటీ ప్రజలకు మున్సిపల్ వైస్ చైర్మన్ కట్ల సంతోష్ విజయదశమి శుభాకాంక్షలు తెలియజేస్తూ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ... దుష్టశక్తులపై దైవశక్తి సాధించిన విజయానికి ప్రతీకగా మహిషాసుర మర్దిని అమ్మవారిని కొలుస్తారు. లోకకల్యాణం కోసం మహిషాసురుడనే రాక్షసుడిని సంహరించిన దుర్గాదేవి రూపమే మహిషాసుర మర్దిని. ధర్మాన్ని కాపాడుతూ అధర్మాన్ని అంతం చేసే శక్తికి, ధైర్యానికి, విజయానికి ఈ అమ్మవారి రూపం ప్రతీకగా నిలుస్తుందని , ప్రతి ఒక్కరూ చెడుని విడనాడై మంచిని స్వాగతించాలని సూచించారు. మున్సిపాలిటీ ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో జీవించాలని ప్రతి కుటుంబం లో ఆనందం, శాంతివెలివేరియాలని ఆకాంక్షిస్తూ మరోసారి దసరా శుభాకాంక్షలు తెలిపారు.

ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ ని సన్మానం...

- బొడ్రాయి బజార్ నవరాత్రి ఉత్సావకమిటి
- అంగరంగ వైభవంగా బతుకమ్మ సంబరాలు..



ఖమ్మం/తల్లాడ అక్టోబర్ 19(అక్షరం న్యూస్)

తల్లాడ బొడ్రాయి బజార్ నవరాత్రి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న దసరా-బతుకమ్మ ఉత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహించారు.ఈ వేడుకల్లో భాగంగా సత్తుపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీమతి మట్టా రాగమయి దయానంద్ పాల్గొని ఈ సందర్భంగా బొడ్రాయి బజార్ నవరాత్రి ఉత్సవ కమిటీ మహిళా సభ్యులు ఎమ్మెల్యే ని పూలమాల, శాలువాతో ఘనంగా సన్మానించారు.బతుకమ్మ పేర్చి, కోలాటం ఆటలతో మహిళలు సందడి చేయగా, ఎమ్మెల్యే వారితో కలిసి ఆనందంగా గడిపారు. తెలంగాణ సంస్కృతికి ప్రతీక అయిన బతుకమ్మ పండుగను ఇలా ఘనంగా నిర్వహిస్తున్న కమిటీ సభ్యులను ఎమ్మెల్యే అభినందించారు.ఈ కార్యక్రమంలో నవరాత్రి ఉత్సవ కమిటీ సభ్యులు, మహిళా మండలి సభ్యులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

వైరా నియోజకవర్గ ప్రజలకు దసరా శుభాకాంక్షలు..

- జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు
- బాదావత్ సైదులు నాయక్



ఖమ్మం/ వైరా టౌన్ అక్టోబర్ 19 (అక్షరం న్యూస్)

విజయదశమి పర్వదినం సందర్భంగా, జిల్లా, మండల, ఉప్పల చేలక గ్రామ ప్రజలకు, జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు బాదావత్ సైదులు నాయక్ దసరా శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలందరికి అన్నింటా శుభం చేకూరాలని, ప్రజల జీవితంలో దసరాను మించిన పండుగ లేదన్నారు.దసరా పండుగలో మనసంప్రాదాయం, సంస్కృతితో పాటు ఆత్మీయత మిలితమై ఉందన్నారు.ఈ పర్వదినాన్ని ప్రజలు ఆనందోత్సాహాల మధ్య జరుపుకోవాలని ఆకాంక్షించారు. చెడు ఎంత శక్తి వంతంగా కనిపిస్తున్నా, చివరికి మంచితనమే విజయం సాధిస్తుందని,దసరా పండుగ దీనిని గుర్తు చేస్తుందన్నారు. చెడు పై మంచి విజయం సాధించిన రోజు విజయ దశమి అన్నారు. విజయ దశమి రోజు పాలపిట్టను చూస్తే శుభం కలుగుతుందని, అమ్మవారి ఆశీస్సులు ప్రజల దీవెన ఎల్లప్పుడు ఉండాలని, ఈ దసరా మారిన్ని విజయాలను అందించాలని కోరుకుంటున్నట్లు ప్రకటనలో తెలిపారు.అదేవిధంగా:- ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క కి వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కి రెవెన్యూ గృహనిర్మాణ సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కి, వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ కిప్రత్యేక దసరా శుభాకాంక్షలు తెలియజేశారు.వారి నాయకత్వంలో :-జిల్లాలోని అన్ని నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని, ప్రజల జీవితాల్లో సంతోషం వెల్లివిరియాలని కోరుకుంటూ మరోసారి జిల్లా ప్రజలందరికీ విజయదశమి పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

మున్సిపాలిటీ ప్రజలందరికీ విజయదశమి శుభాకాంక్షలు..

- మున్సిపల్ చైర్ పర్సన్ డాక్టర్ కాపా చంద్రకళ మురళీకృష్ణ



ఖమ్మం/ వైరా టౌన్ అక్టోబర్ 19 (అక్షరం న్యూస్)

వైరా మున్సిపాలిటీ పరిధిలోని ప్రజలందరూ విజయదశమి పండుగ ను అత్యంత భక్తితో జరుపుకోవాలని అన్నారు చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతిగా నిలిచే విజయదశమి కొత్త ఆశలు సరికొత్త ఆకాంక్షాలతో ముందుకు సాగాలని దసరా అంటే క్యాలెండర్లో పండుగ రోజు మాత్రమే కాదని పేగు బంధాలను గుర్తు చేసి ఆత్మీయ వేడుక అని జమ్మి ఆకుల్లా బంగారం భవిష్యత్తు ఉండాలని కోరుకుంటూ ఒకరినొకరు ఆప్యాయతగా ఆత్మీయతగా పల్లె ప్రజలు జరుపుకునే సంబరం దసరా పండుగని దసరా అంటేనే మన సంస్కృతి మన సాంప్రదాయం ఆచారాలు వేరు అని పల్లె ప్రజల ఆకాంక్ష ఒక్కటేనని పంటల పండాలి పాడిపంటలు సమృద్ధిగా ఉండాలి ని ఆత్మీయతతో విందుతూ ముగిసే దసరా పండుగ తెలంగాణ సంస్కృతికి అర్థం పడుతుందని ఈ సందర్భంగా డాక్టర్ కాప చంద్రకళ మురళీకృష్ణ పేర్కొన్నారు వేడుకల్లా జరుపుకునేది విజయదశమి ఆమె అన్నారు విజయదశమి వేడుకలు ప్రజలందరూ అత్యంత భక్తితో జరుపుకోవాలని కోరారు. ప్రజలందరికీ విజయదశమి శుభాకాంక్షలు తెలియజేశారు.

చెడుపై మంచి విజయం సాధించిన విజయదశమి

స్ఫూర్తితో పట్టణ అభివృద్ధికి సమష్టిగా కృషి చేద్దాం...

- 13వ వార్డు కౌన్సిలర్ ముళ్ళపాటి విజయలక్ష్మి, తొలి వైస్ చైర్మన్ ముళ్ళపాటి సీతారాములు

ఖమ్మం/ వైరా టౌన్ అక్టోబర్ 19 (అక్షరం న్యూస్)

విజయదశమి పర్వదినం సందర్భంగా మున్సిపాలిటీ పరిధిలోని ప్రజలందరికీ మున్సిపాలిటీ 13వ వార్డు కౌన్సిలర్ ముళ్ళపాటి విజయలక్ష్మి, తొలి వైస్ చైర్మన్ ముల్లపాటి సీతారాములు హృదయపూర్వక దసరా శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా నిలిచే విజయదశమి ప్రతి ఒక్కరి జీవితాల్లో సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు, శాంతి, సిరిసంపదలు నింపాలని ఆకాంక్షించారు.దసరా పండుగ మనకు ధర్మం, సత్యం, ధైర్యం, ఐకమత్యం వంటి గొప్ప విలువలను గుర్తుచేస్తుందని పేర్కొన్నారు. ఈ పర్వదినం సందర్భంగా ప్రతి కుటుంబంలో ఆనందం వెల్లివిరియాలని, ప్రజలందరూ సుఖశాంతులతో జీవించాలని ఆకాంక్షించారు.ప్రజల సహకారంతో పట్టణ ప్రగతికి బాటలు వేస్తూ.. స్వచ్ఛమైన, పచ్చదనంతో నిండిన, పరిశుభ్రమైన పట్టణ నిర్మాణమే లక్ష్యంగా ముందుకు సాగుదాం అని పిలుపునిచ్చారు. పండుగల స్ఫూర్తితో ప్రజల మధ్య సోదరభావం, ఐకమత్యం మరింత బలపడాలని, ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా పరిసరాల పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ప్రజల సంక్షేమం, పట్టణ అభివృద్ధి, మెరుగైన మౌలిక సదుపాయాల కల్పనకు నిరంతరం కృషి చేస్తూ, ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా మున్సిపాలిటీ ముందుకు సాగుతుందని తెలిపారు.ఈ విజయదశమి ప్రతి ఇంటా విజయాలను తీసుకురావాలని, ప్రతి కుటుంబంలో సంతోషాల వెలుగులు నింపాలని, మన పట్టణం అభివృద్ధిలో నూతన శిఖరాలను అధిరోహించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ.. ప్రజలందరికీ విజయదశమి శుభాకాంక్షలు!



చెడుపై సాధించిన విజయమే దసరా ప్రజలందరికీ దసరా శుభాకాంక్షలు..

- డాక్టర్ కాపా మురళీకృష్ణ



ఖమ్మం/వైరా టౌన్ అక్టోబర్ 19 (అక్షరం న్యూస్)

చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీక దసరా అని, దసరా పండుగను ప్రశాంత వాతావరణంలో ఘనంగా జరుపుకోవాలని డిసిసి మెడికల్ సెల్ అధ్యక్షులు డాక్టర్ కాపా మురళీకృష్ణతెలిపారు.ప్రజలకు దసరా శుభాకాంక్షలు తెలిపారు. దసరా తో ప్రతి ఒక్కరిలో చెడు భావనలు తొలగిపోయి మంచి ఆలోచనలతో ముందుకు సాగాలన్నారు. శమీ పూజ చేసి జమ్మి ఆకును బంగారంగా స్వీకరించే గొప్ప సంస్కృతి తెలంగాణ ప్రజలదన్నారు. ఈ విజయదశమి ప్రజలందరికీ విజయాలు చేకూర్చాలని ఆకాంక్షించారు. దసరా పండగ రోజున పాలపిట్టను చూడటం ఆచారమని పాలపిట్టనుచూస్తే శుభ సూచకమని అన్నారు. దసరా రోజున పాలపిట్టను చూస్తే అంతా మంచే జరుగుతుందని చేపట్టిన పని విజయవంతం అవుతుందని చెప్పారు ప్రజలందరికీ మరొక్కసారి విజయదశమి శుభాకాంక్షలు తెలియజేశారు.

నీటి విలువను గుర్తుచేస్తూ పట్టణంలో అవగాహన ఫ్లెక్సీలు ఏర్పాటు చేసిన వైస్ చైర్మన్ కట్ల సంతోష్



ఖమ్మం/ వైరా టౌన్ అక్టోబర్ 19 (అక్షరం న్యూస్)

కుండలో నీరు ఉంటేనే ఇంట్లో సంతోషం.. భూమిలో నీరు ఉంటేనే భవిష్యత్తుకు భరోసా! నీటి విలువను ప్రజలకు గుర్తుచేస్తూ, భవిష్యత్తులో ఎదురయ్యే నీటి ఇబ్బందులపై ముందస్తు అవగాహన కల్పించే దిశగా వైరా మున్సిపాలిటీ చర్యలు చేపట్టింది. ఎల్‌నినో ప్రభావం, వర్షపాతంలో లోటు ఏర్పడే అవకాశాల నేపథ్యంలో నీటిని పొదుపుగా వినియోగించుకోవాల్సిన ఆవశ్యకతను వివరిస్తూ మున్సిపల్ వైస్ చైర్మన్ కట్ల సంతోష్ ఆధ్వర్యంలో పట్టణంలో అవగాహన ఫ్లెక్సీలను ఏర్పాటు చేశారు.నేడు మనం వృథా చేస్తున్న నీటి చుక్కే.. రేపు మనకు దొరకని అమృత బిందువు కావచ్చు. ఇప్పటి నుంచే జాగ్రత్త పడకపోతే భవిష్యత్తులో తాగునీటి అవసరాలు తీర్చుకోవడం సవాలుగా మారే ప్రమాదం ఉంది. ఈ విషయాన్ని ప్రజలకు సులభంగా అర్థమయ్యేలా ఫ్లెక్సీలపై నీటి సంరక్షణకు సంబంధించిన ఎనిమిది ముఖ్యమైన సూచనలను పొందుపరిచారు. ప్రజలు తమ ఇళ్లలోనే నీటిని ఆదా చేసే అలవాట్లు పాటించేలా సందేశాన్ని అందించారు.ఇళ్లపై పడే వర్షపు నీటిని ఇంకుడు గుంతల ద్వారా భూమిలోకి పంపించడం, లీకవుతున్న కుళాయిలను వెంటనే మరమ్మతు చేయించడం, స్నానం మరియు వాహనాల శుభ్రతలో నీటిని పొదుపుగా వినియోగించడం, ఆర్ఓ వ్యర్థ జలాలను ఇతర అవసరాలకు ఉపయోగించడం వంటి చిన్నచిన్న చర్యలు భవిష్యత్తులో ఎంతో మేలు చేస్తాయి. మొక్కలను పెంచడం, పచ్చదనాన్ని కాపాడటం, నీటి వృథాను అరికట్టడం ద్వారా భూగర్భ జలాల సంరక్షణకు ప్రతి ఒక్కరూ తమ వంతు సహకారం అందించవచ్చు.నీటి సంరక్షణపై ప్రజల్లో బాధ్యతను పెంపొందించాలనే ఉద్దేశంతో వైరా మున్సిపల్ వైస్ చైర్మన్ కట్ల సంతోష్ ఈ అవగాహన కార్యక్రమానికి ప్రాధాన్యత ఇచ్చారు. నీటి సమస్య వచ్చిన తర్వాత ప్రత్యామ్నాయాల కోసం వెతకడం కంటే, సమస్య రాకముందే జాగ్రత్తలు తీసుకోవడం ఎంతో ముఖ్యమనే సందేశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు ప్రయత్నిస్తున్నారు.నీటిని ఆదా చేయడం అంటే కేవలం మన అవసరాలను తీర్చుకోవడం మాత్రమే కాదు.. మన పిల్లల భవిష్యత్తును కాపాడుకోవడం కూడా. ప్రతి కుటుంబం నీటి పొదుపును ఒక బాధ్యతగా స్వీకరిస్తేనే పట్టణంలో జల భద్రతకు బలమైన పునాది పడుతుంది.

అబ్బబ్బ పులుపు.. అయినా తినుము!



కొంతమంది గ్రహరాశుల గమనాన్ని గణించి కాలాన్ని కొలిస్తే.. సామాన్యుడు మార్కెట్లోని ఫలరాశులు చూసి కాలాన్ని తెలుసుకుంటారు. ఇప్పుడు మార్కెట్లలో ఉన్న ఉసిరి, సీతాఫలం, జామ పండ్ల రాశులు శీతాకాలం వచ్చిందని చెబుతున్నాయి. కాలాన్ని బట్టి ప్రకృతి ఇచ్చే ఫలాలు ఆరోగ్యానికి ఎంతో మంచిదని తెలుసు. కానీ, ఫ్లూ జ్వరాలకు భయపడి 'అబ్బబ్బ పులుపు... తిననే తినను' అనేవాళ్లున్నారు. ఎందుకు తినరంటే.. పులుపు తింటే జలుబు చేస్తుందని సమాధానం చెబుతూ ఉంటారు. ఇది నిజం కాదు. కానీ, ఎక్కువ మంది జనం నమ్ముతున్నారు. కారణం శీతాకాలానికి ముందు ఈ పుల్లని ఉసిరి, నిమ్మ, నారింజ మారెట్లోకి అడుగుపెడతాయి.ఇదే కాలంలో చల్లని గాలిని ఆసరా చేసుకుని వైరస్‌లు విజృంభిస్తుంటాయి. రెండూ ఒకేసారి ప్రవేశించడంతో పులుపు తినడం వల్లే జలుబు చేసిందని అభిప్రాయం ఏర్పడింది. నిజానికి ఈ పుల్లని పండ్లు తింటే శీతాకాలంలో విజృంభించే వైరల్ ఫీవర్లు, ఫ్లూ జ్వరాలను ఎదుర్కొనే వ్యాధి నిరోధకత వస్తుంది. నిమ్మ, నారింజ, బత్తాయి పండ్లతోపాటు ఉసిరి, జామ పండ్లలో విటమిన్-సి పుష్కలంగా ఉంటుంది. యాంటి ఆక్సిడెంట్లు ఉంటాయి. ఇవి వ్యాధినిరోధకతను పెంపొందిస్తాయి. అందువల్ల శీతాకాలంలో జలుబు రాకుండా, వైరల్ ఫీవర్లు వచ్చినా తేలిగ్గా కోలుకునేందుకు పుల్లని పండ్లు మేలు చేస్తాయి. కాబట్టి తక్కువ ధరలో ఎక్కువ మేలు చేసే సీజన్ ఫ్రూట్స్‌ని ఎప్పుడూ కాదనుకోవద్దు.

చిన్న వయసులోనే ఎముకల బలంపై శ్రద్ధ.. ఆస్టియోపోరోసిస్ ముప్పును తగ్గించుకోండిలా..



ఆస్టియోపోరోసిస్ (ఎముకల సాంద్రత తగ్గి బలహీనపడే వ్యాధి) కారణంగా ఎముకలు బలాన్ని కోల్పోయి, చిన్న దెబ్బలకే విరిగిపోయే ప్రమాదం పెరుగుతుంది. వయసు పెరిగే కొద్దీ ఈ సమస్య వచ్చే అవకాశం ఎక్కువగా ఉంటుంది. ముఖ్యంగా మెనోపాజ్ దశ దాటిన మహిళల్లో ఈ ముప్పు అధికంగా కనిపిస్తుంది. అయితే వృద్ధాప్యంలో ఉన్న పురుషులు, కొన్ని ఆరోగ్య సమస్యలతో బాధపడేవారు కూడా ఈ వ్యాధి బారిన పడతారు. ఎక్కువ కాలం మంచానికే పరిమితం కావడం, శారీరక శ్రమ లేకపోవడం, దీర్ఘకాలిక అనారోగ్యాలు, సరైన పోషకాహారం తీసుకోకపోవడం వంటి అంశాలు ఎముకల సాంద్రత తగ్గడానికి కారణమవుతాయి.

చిన్న వయసులో జాగ్రత్తలు అవసరం..

వృద్ధాప్యంలో ఎముకల ఆరోగ్యం ఎలా ఉంటుందనేది చిన్న వయసులో మనం తీసుకునే జాగ్రత్తలపైనా ఆధారపడి ఉంటుంది. సాధారణంగా 20 నుంచి 30 ఏళ్ల మధ్య శరీరం గరిష్ఠ ఎముక ద్రవ్యరాశిని అభివృద్ధి చేసుకుంటుంది. ఈ వయసులో శారీరకంగా చురుకుగా ఉండి, క్రమం తప్పకుండా వ్యాయామం చేసేవారిలో ఎముకల బలం మెరుగ్గా ఉంటుంది. వయసు పెరిగేకొద్దీ ఎముకల సాంద్రత క్రమంగా తగ్గినా, చిన్న వయసులో ఏర్పడిన ఈ అదనపు బలం కొంతవరకు రక్షణగా నిలుస్తుంది. ఎముకల ద్రవ్యరాశిని పెంచడంలో, దాన్ని కాపాడుకోవడంలో వ్యాయామం కీలక పాత్ర పోషిస్తుంది. చురుకైన నడక, పరుగెత్తడం, శరీర బరువును ఎముకలు భరించేలా చేసే తగిన శారీరక కార్యకలాపాలు ఎముకల నిర్మాణాన్ని ప్రేరేపిస్తాయి. తక్కువ ప్రభావంతో కూడిన క్రీడలు కూడా ఉపయోగకరంగా ఉంటాయి. బరువులతో చేసే వ్యాయామాలు కండరాల బలాన్ని పెంచడంతోపాటు శరీర సమతుల్యతను మెరుగుపరుస్తాయి. దీనివల్ల వృద్ధాప్యంలో పడిపోవడం, ఎముకలు విరగడం వంటి ప్రమాదాలు తగ్గే అవకాశం ఉంటుంది.

చీఫ్ సెలెక్టర్‌గా ప్రజ్ఞాన్ ఓజా.. కన్ఫర్మ్ చేసిన బీసీసీఐ



ముంబై : అనుకున్నట్లే జరిగింది. బీసీసీఐ చీఫ్ సెలెక్టర్‌గా ప్రజ్ఞాన్ ఓజా సెలెక్ట్ అయ్యారు. అజిత్ అగార్కర్ స్థానంలో ఓజా ఇక సేవలు అందించనున్నారు. అయితే తాజాగా బీసీసీఐ ప్యానల్‌లోకి రమేశ్ పవార్‌కు చోటు కల్పించారు. టీమిండియా పురుషుల జట్టుకు సెలక్షన్ కమిటీలో చీఫ్ సెలెక్టర్‌గా మాజీ బౌలర్ ప్రజ్ఞాన్ ఓజాను నియమిస్తున్నట్లు ఇవాళ బీసీసీఐ కన్ఫర్మ్ చేసింది. నిన్నటి వరకు తాత్కాలిక సెలెక్టర్‌గా ఓజా చేశాడు. ఇప్పుడు బీసీసీఐ అతనికి పూర్తి బాధ్యతలు అప్పగించింది. అశోక్ మల్హోత్రా, జతిన్ పరాంజపే నేతృత్వంలోని క్రికెట్ అడ్వైజరీ కమిటీ .. మెన్స్ సెలెక్షన్ కమిటీ సభ్యులను నియమించే ప్రక్రియను చేపట్టింది. సీనియార్టీ ఆధారంగా మెన్స్ సెలెక్షన్ కమిటీ సమావేశాలకు ప్రజ్ఞాన్ ఓజా నేతృత్వం వహిస్తారని బీసీసీఐ చెప్పింది. టెస్టు మ్యాచ్‌లు ఆడిన ఆధారంగా ఆ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. కమిటీలో శివ సుందర్ దాస్, ఆర్పీ సింగ్, అజయ్ రాత్రా, రమేశ్ పొవార్ ఉన్నారు. భారత మెన్స్ క్రికెట్ జట్టును ఎంపిక చేసే బాధ్యత ఈ అయిదుగురి సభ్యులపై ఉంటుంది.48 ఏళ్ల పవార్ రెండు టెస్టులు, 31 వన్డేలు ఆడాడు. 2004 నుంచి 2007 మధ్య అతను ఇండియాకు రిప్రజెంట్ చేశాడు. భారత మహిళ క్రికెట్ జట్టుకు రెండు సార్లు హెడ్ కోచ్‌గా కూడా పొవార్ బాధ్యతలు నిర్వర్తించాడు. ఆయన కోచ్‌గా ఉన్నప్పుడే మహిళల జట్టు ఆసియాకప్ టైటిల్ గెలుచుకున్నది. కామన్‌వెల్త్ గేమ్స్‌లో సిల్వర్ దక్కింది. బీసీసీఐ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌లోనూ అతను స్పిన్ బౌలింగ్ కోచ్‌గా చేశాడు.మాజీ చీఫ్ సెలెక్టర్ అజిత్ అగార్కర్‌పై బీసీసీఐ ప్రశంసలు కురిపించింది. ఆయన పదవీ కాలంలో ఇండియా మూడు ఐసీసీ ట్రోఫీలు, రెండు ఆసియాకప్ టైటిళ్లతో పాటు ఏషియన్ గేమ్స్‌లో గోల్డ్ గెలుచుకున్నట్లు బీసీసీఐ కార్యదర్శి దేవజిత్ సైకా తెలిపారు.

ఏషియన్ పారా గేమ్స్.. లాంగ్ జంప్‌లో నిషాద్ కుమార్‌కు స్వర్ణం..




నగోయా: ఏషియన్ పారా గేమ్స్‌లో భారత్‌కు మొదటి రోజే రెండు స్వర్ణం లభించింది. మెన్స్ టీ47 లాంగ్ జంప్ ఈవెంట్‌లో నిషాద్ కుమార్(చీఱంస్త్రుఃు ఖబఝుతీ) గోల్డ్ మెడల్ గెలిచాడు. రెండు సార్లు పారాఒలింపిక్స్‌లో సిల్వర్ గెలిచిన నిషాద్.. ఏషియన్ గేమ్స్‌లో తన సత్తా చాటాడు. లాంగ్ జంప్ ఈవెంట్‌లో పూర్తి ఆధిపత్యాన్ని ప్రదర్శించాడు. అతని బెస్ట్ జంప్ 7.11 మీటర్లుగా ఉంది. ఫైనల్స్‌లో అతను రెండు సార్లు ఆ మార్క్ అందుకున్నాడు. తొలి జంప్‌లో నిషాద్ 6.95 మీటర్ల దూకాడు. ఆ తర్వాత సెకండ్ అటెంప్ట్‌లో 7.08మీటర్లకు చేరుకున్నాడు. ఇక మూడవ రౌండ్‌లో మరింత మెరుగైన ప్రదర్శన ఇస్తూ 7.11 మీటర్ల మేర దూకాడు. ఇక నాలుగవ ప్రయత్నంలో అతను ఫౌల్ అయ్యాడు. చివరి రెండు జంప్స్‌లో అతను మళ్లీ పుంజుకున్నాడు. అయిదో జంప్‌లో 7.11 మీటర్లు, ఆరో జంప్‌లో 7.07 మీటర్ల దూకి స్వర్ణ పతకాన్ని కైవసం చేసుకున్నాడు. ఉజ్బెకిస్తాన్‌కు చెందిన ఒమాద్బేక్ ఖాసనోవ్‌కు సిల్వర్, శ్రీలంక స్టార్ సఫ్రాన్‌కు బ్రాంజ్ మెడల్స్ దక్కాయి.జూడో ఈవెంట్‌లో ఇండియాకు సిల్వర్ మెడల్ దక్కింది. మహిళల ఈవెంట్‌లో వరల్డ్ నెంబర్ వన్ ఐబైక్ కిజీ ఫైనల్లో సత్తా చాటింది. దీంతో భారత అథ్లెట్ కోకిలకు రజత పతక్కం దక్కింది. ఏషియన్ పారా గేమ్స్‌లో వరుసగా రెండోసారి కోకిల మెడల్ గెలుచుకున్నది. 2022లో హాంగ్‌జూ క్రీడల్లో ఆమె ఇదే ఈవెంట్‌లో బ్రాంజ్ మెడల్ దక్కింది.

ఏషియన్ పారా గేమ్స్.. షూటర్ మోనాకు గోల్డ్, అవనికి సిల్వర్



నగోయా: జపాన్‌లో జరుగుతున్న ఏషియన్ పారా గేమ్స్(ూంఋఅ ్రాఖతీఋ +ఖఎవం)లో ఇండియా చరిత్ర సృష్టించింది. పారా షూటర్లు మోనా సింగ్, అవని లేఖరా .. స్వర్ణ, రజత పతకాలు గెలిచారు. మహిళల 10మీటర్ల ఎయిర్ రైఫిల్ ఫైనల్‌లో అరుదైన ఘనత సాధించారు. ఓ ఈవెంట్‌లో టాప్ రెండు మెడల్స్‌ను ఇండియన్ అథ్లెట్లు గెలవడం ఇదే మొదటిసారి. మోనా అగర్వాల్‌కు గోల్డ్ మెడల్ దక్కగా, ఇక అవని లేఖరాకు సిల్వర్ మెడల్ దక్కింది. ఇద్దరి మధ్య రసవత్తర పోరు సాగింది. మోనా 250 పాయింట్లు సాధించగా, అవని 249.6 స్కోరుతో గట్టి పోటీ ఇచ్చింది. ఇక ఇవాళ ఆర్చరీ ఈవెంట్‌లో శీతల్ దేవి .. పారా ఆర్చరీలో వరల్డ్ రికార్డు క్రియేట్ చేసింది. ఇక జూడో ఈవెంట్‌లో మహిళల 52 కేజీల కేటగిరీలో కోకిలకు మెడల్ దక్కే అవకాశాలు ఉన్నాయి.

అంబానీల నవరాత్రి వేడుకల్లో స్పెషల్ అట్రాక్షన్‌గా ధోనీ.. ఆ రైడ్ ఎక్కనంటూ సరదా సైగలు!



గుజరాత్‌లోని జామ్‌నగర్‌లో అంబానీల నవరాత్రి వేడుకలు భార్య సాక్షితో కలిసి పాల్గొన్న మాజీ కెప్టెన్ ఎంఎస్ ధోనీ అనంత్ అంబానీతో కలిసి కార్నివాల్‌లో సందడి ఒక రైడ్ ఎక్కేందుకు సరదాగా నిరాకరించిన ఎంఎస్‌డీ

వేడుకలకు సంబంధించిన వీడియోలు వైరల్

టీమిండియా మాజీ కెప్టెన్ మహేంద్ర సింగ్ ధోనీ, అతని అర్ధాంగి సాక్షి.. అంబానీ కుటుంబం నిర్వహించిన నవరాత్రి వేడుకల్లో సందడి చేశారు. గుజరాత్‌లోని జామ్‌నగర్‌లో ఉన్న రిలయన్స్ టౌన్‌షిప్‌లో నిన్న జరిగిన ఈ వేడుకల్లో అనంత్ అంబానీ, రాధిక మర్చంట్‌తో కలిసి ధోనీ దంపతులు పాల్గొన్నారు.ఈ వేడుకల్లో భాగంగా ఏర్పాటు చేసిన కార్నివాల్‌లో ధోనీ, అనంత్ అంబానీ సరదాగా గడిపారు. ఇద్దరూ కలిసి డ్రాగన్ బోట్ వంటి ఫాస్ట్ రైడ్‌ను ఎంజాయ్ చేశారు. అభిమానులతో ముచ్చటిస్తూ, సాక్షితో కలిసి ఐస్‌క్రీం తింటూ ధోనీ చాలా కూల్‌గా కనిపించారు. ఈ కార్నివాల్‌లో ఒక ఆసక్తికర సంఘటన చోటుచేసుకుంది.గిరగిరా తిరిగే ఒక రైడ్ ఎక్కమని అనంత్ అంబానీ ధోనీని ఆహ్వానించారు. అయితే, దానికి ధోనీ సున్నితంగా నిరాకరించారు. ఆ రైడ్ ఎక్కితే తనకు కళ్లు తిరుగుతాయని సరదాగా సైగలు చేస్తూ వివరించారు.అంబానీ కుటుంబం ఏర్పాటు చేసిన ఈ నవరాత్రి వేడుకల్లో కార్నివాల్ రైడ్స్‌తో పాటు గర్బా, ఇతర కార్యక్రమాలు కూడా నిర్వహించారు. ధోనీ, అనంత్ అంబానీ కలిసి గడిపిన క్షణాలకు సంబంధించిన వీడియోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.

రివార్డులతోపాటు అవార్డులూ సాధించే సినిమా



నరేశ్ వీకే, అనుపమ పరమేశ్వరన్, తరుణ్‌భాస్కర్, అఖిల్ ఉడ్డెమారి ప్రధాన పాత్రధారులుగా రూపొందిన ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ 'క్రేజీ కల్యాణం'. బద్రప్ప గాజుల దర్శకుడు. బూసం జగన్‌మోహన్‌రెడ్డి నిర్మాత. ఇటీవలే విడుదలైన ఈ సినిమా థియేటర్లలో ప్రదర్శితమవుతున్నది. ఈ సందర్భంగా ఆదివారం హైదరాబాద్‌లో ఈ సినిమా సక్సెస్‌మీట్‌ని నిర్వహించారు. చిత్ర కథానాయిక అనుపమ పరమేశ్వరన్ మాట్లాడుతూ 'ఆడియన్స్ రెస్పాన్స్ అద్భుతంగా ఉంది. గట్స్, ప్యాషన్ ఉన్న ఇలాంటి టీమ్ ఉంటేనే, ఈ తరహా విజయాలు సాధ్యమవుతాయి. నేను కమర్షియల్ సినిమాలతోపాటు కంటెంట్ ఓరియెంటెడ్ సినిమాలు కూడా చేస్తుండటం వల్ల ప్రేక్షకులకు వినోదంతో పాటు మంచి సందేశం కూడా ఇవ్వగలుతున్నా. వినోదం, సందేశం రెండూ ఉన్న సినిమా 'క్రేజీకల్యాణం" అని పేర్కొన్నారు. దసరా పండక్కి రక్తపాతాలతో కూడిన సినిమాలతోపాటు రక్తసంబంధాల కథల్ని కూడా చూస్తామని ప్రేక్షకులు రుజువు చేశారని, భావోద్వేగాలతో ప్రతి తెలుగువాడినీ కలిపే సినిమా ఇదని, రివార్డ్స్‌తోపాటు ఈ సినిమా అవార్డులను కూడా సాధిస్తుందని అగ్రనటుడు నరేశ్ వీకే నమ్మకం వెలిబుచ్చారు. ఇంకా చిత్రబృందమంతా మాట్లాడారు.

తెలంగాణ రన్నరప్



హైదరాబాద్, : బ్యాండీ అసోసియేషన్ ఆఫ్ ఇండియన్స్ ఆధ్వర్యంలో ఢిల్లీలో జరిగిన 8వ జాతీయ బ్యాండీ చాంపియన్‌షిప్‌లో తెలంగాణ జట్టు రన్నరప్ సాధించింది. సాకర్, ఐస్ స్కేటింగ్ విభాగాల్లో నిర్వహించే పలు పోటీలో తెలంగాణ యువ జట్టు 3 స్వర్ణాలు, ఒక రజతం సాధించి 18 పాయింట్లతో రెండో స్థానంలో నిలిచింది.

తడబడుతున్న సౌతాఫ్రికా.. 97/5



గెబెహా : సొంతగడ్డపై ఆస్ట్రేలియాతో జరుగుతున్న రెండో టెస్టులోనూ సౌతాఫ్రికా బ్యాట్‌తో తడబడుతున్నది. రెండోరోజు వర్షం కాస్త తెరిపినివ్వగా 31 ఓవర్ల ఆట మాత్రమే సాధ్యమైన మ్యాచ్‌లో సఫారీలు ఆట ముగిసే సమయానికి 5 వికెట్ల నష్టానికి 97 రన్స్ చేశారు. స్కాట్ బొలాండ్ (4/31) మరోసారి నిప్పులు చెరిగి సఫారీ టాపార్డర్‌ను కుప్పకూల్చాడు. అయితే సౌతాఫ్రికా సారథి టెంబా బవుమా (41 నాటౌట్) తన జట్టును ఆదుకున్నాడు.


చిన్మయ్ 400 నాటౌట్.. క్వాడ్రబుల్ సెంచరీ చేసిన రెండో భారత క్రికెటర్

మిజోరాం బ్యాటర్ సరికొత్త చరిత్ర



సొవిమా (నాగాలాండ్) : సుదీర్ఘ చరిత్ర కల్గిన రంజీ ట్రోఫీలో మిజోరాం బ్యాటర్ చిన్మయ్ సుతార్ సంచలన ప్రదర్శనతో రికార్డుల దుమ్ముదులిపాడు. రంజీ ట్రోఫీ ప్లేట్ గ్రూప్‌లో నాగాలాండ్‌తో ఆడుతున్న మ్యాచ్‌లో సుతార్ (517 బంతుల్లో 400 నాటౌట్, 46 ఫోర్లు, 7 సిక్స్‌లు) ఈ టోర్నీ చరిత్రలో క్వాడ్రబుల్ సెంచరీ చేసిన రెండో బ్యాటర్‌గా రికార్డులకెక్కాడు. మొత్తంగా ఫస్ట్‌క్లాస్ క్రికెట్‌లో పదో ప్లేయర్‌గా నిలిచాడు. రంజీల్లో ఈ ఘనత సాధించినవారిలో ఈ రికార్డు గతంలో మహారాష్ట్ర బ్యాటర్ బాబా సాహెబ్ నింబాల్కర్ (443 నాటౌట్– 1948లో ఖతియావార్‌పై) పేరిట ఉండేది.ఓవరాల్‌గా ఫస్ట్‌క్లాస్ క్రికెట్‌లో అత్యధిక వ్యక్తిగత స్కోరుచేసిన బ్యాటర్‌గా వెస్టిండీస్ దిగ్గజం బ్రియాన్ లారా (1994లో వార్‌విక్‌షేర్ తరపున ఆడుతూ దర్హమ్‌పై 501నాటౌట్) పేరిట నమోదైంది. కాగా, సుతార్ క్వాడ్రబుల్ సెంచరీతో తొలి ఇన్నింగ్స్‌లో మిజోరాం.. తొలి ఇన్నింగ్స్‌ను 581 రన్స్ వద్ద డిక్లేర్ చేసింది. సహచర బ్యాటర్లంతా విఫలమవగా మిజోరాం స్కోరు 392 పరుగుల వద్ద ఉండగా పదో నంబర్ బ్యాటర్ చాక్‌చువాక్ క్రీజులోకి రాగా అతడిని నాన్‌స్ట్రైక్ ఎండ్‌లో నిలబెట్టిన సుతార్ పదో వికెట్‌కు ఏకంగా 189 రన్స్ పార్ట్‌నర్‌షిప్ నెలకొల్పాడు. ఇందులో సుతార్ చేసినవే 169 కావడం విశేషం.

షాహిద్ అఫ్రిది మృతిచెందినట్లు సోషల్ మీడియాలో ఫేక్ పోస్టు



న్యూఢిల్లీ: పాకిస్థాన్ మాజీ కెప్టెన్, క్రికెటర్ షాహిద్ అఫ్రిది మృతి చెందినట్లు సోషల్ మీడియాలో ఓ ఫేక్ పోస్టు వైరల్ అయ్యింది. దీంతో సోషల్ మీడియాలో దుమారం చెలరేగింది. గతంలో 2005 జూన్ లోనూ ఇదే తరహా ఫేక్ న్యూస్ వ్యాపించింది. క్రికెటర్ అఫ్రిది మరణించి నట్లు సోషల్ మీడియాలో ఓ నివాళి పోస్టర్ వైరల్ కావడంతో తీవ్ర స్థాయిలో విమర్శలు వస్తున్నాయి. అయితే ఆ పోస్టు వాస్తవం కాదు అని మరికొందరు ఎక్స్ అకౌంట్లలో రియాక్ట్ అయ్యారు. కరాచీలో జరిగిన తమ ఫౌండేషన్ ఓపెనింగ్ సెర్మనీలో షాహిద్ అఫ్రిది పాల్గొన్నట్లు తెలుస్తోంది. డెత్ రూమర్‌ను కొందరు నెటిజన్లు కొట్టిపారేశారు. తప్పుడు సమాచారం షేర్ చేసిన ఆ అకౌంట్ హోల్డర్‌పై చర్యలు తీసుకోవాలని కొందరు డిమాండ్ చేశారు. మరీ హీన స్థాయిలో జనం ప్రవర్తిస్తున్నట్లు కొందరు ఆరోపించారు. అఫ్రిది బ్రతికే ఉన్నారని, ఇది ప్యూర్లీ ఫేక్ న్యూస్ అని మరొకరు పేర్కొన్నారు. ఎక్స్‌కు చెందిన ఏఐ చాట్‌బాట్ గ్రోక్‌లోనూ ఫ్యాక్ట్ చెకింగ్ చేశారు. అయితే అది ఫేక్ న్యూస్ అని, షాహిద్ అఫ్రిది సజీవంగా ఉన్నట్లు గ్రోక్ చెప్పింది.





ఎన్టీఆర్ 'డ్రాగన్'లో భారీ సాంగ్..

రామోజీ ఫిల్మ్ సిటీలో ప్రత్యేక సెట్, ఫ్లాష్‌బ్యాక్‌పై ఆసక్తికరమైన టాక్!



యంగ్ టైగర్ ఎన్టీఆర్, యాక్షన్ చిత్రాల దర్శకుడు ప్రశాంత్ నీల్ కలయికలో తెరకెక్కుతున్న చిత్రం 'డ్రాగన్'. ఈ సినిమా ప్రకటన వచ్చినప్పటి నుంచే అభిమానుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. ముఖ్యంగా ప్రశాంత్ నీల్ తనదైన శైలిలో ఎన్టీఆర్‌ను ఎలా చూపించబోతున్నారనే ఆసక్తి అందరిలోనూ ఉంది. ఈ నేపథ్యంలో సినిమా షూటింగ్‌కు సంబంధించిన తాజా సమాచారం అభిమానుల్లో ఉత్సాహాన్ని పెంచుతోంది. కొంతకాలం విరామం తర్వాత ఎన్టీఆర్ అక్టోబర్ 15న 'డ్రాగన్' షూటింగ్ సెట్‌లోకి తిరిగి అడుగుపెట్టినట్లు సమాచారం. ప్రస్తుతం జరుగుతున్న షెడ్యూల్‌లో కీలకమైన యాక్షన్ సన్నివేశాలను తెరకెక్కిస్తున్నట్లు తెలుస్తోంది. ప్రశాంత్ నీల్ సినిమాల్లో యాక్షన్ సన్నివేశాలకు ప్రత్యేక గుర్తింపు ఉంటుంది. ఎన్టీఆర్ వంటి అద్భుతమైన నటుడితో ఆయన ఎలాంటి యాక్షన్ సన్నివేశాలను రూపొందిస్తున్నారనే అంశంపై ఆసక్తి నెలకొంది. ఈ షెడ్యూల్‌లో ఎన్టీఆర్‌తో పాటు సినిమాలోని ఇతర ప్రధాన తారాగణం కూడా పాల్గొంటున్నట్లు తెలుస్తోంది. కథలో కీలకమైన సన్నివేశాలను పూర్తి చేసే పనిలో చిత్ర బృందం నిమగ్నమైందని సమాచారం. ప్రస్తుతం జరుగుతున్న షెడ్యూల్ పూర్తయిన తర్వాత మరో కీలకమైన షెడ్యూల్‌ను ప్రారంభించనున్నట్లు ప్రచారం జరుగుతోంది. హైదరాబాద్‌లోని రామోజీ ఫిల్మ్ సిటీలో ప్రత్యేకంగా నిర్మిస్తున్న భారీ సెట్‌లో ఓ పాటను చిత్రీకరించనున్నట్లు సమాచారం. ఈ పాటను ప్రధానంగా ఎన్టీఆర్‌పై చిత్రీకరించనున్నారని టాక్ వినిపిస్తోంది. ఈ పాట కోసం భారీ సెట్ ఏర్పాటు చేస్తున్నారనే వార్త అభిమానుల్లో ఆసక్తిని పెంచుతోంది. సాధారణంగా భారీ బడ్జెట్ చిత్రాల్లో పాటల చిత్రీకరణకు ప్రత్యేకమైన సెట్స్, విభిన్నమైన నేపథ్యాలను ఉపయోగిస్తుంటారు. 'డ్రాగన్'లో కూడా ఈ పాటను ప్రత్యేకంగా రూపొందించనున్నట్లు తెలుస్తోంది. అయితే పాటకు సంబంధించిన పూర్తి వివరాలు, చిత్రీకరణ తేదీలు, పాటలో కనిపించే ఇతర నటీనటుల గురించి చిత్ర బృందం నుంచి అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. ప్రశాంత్ నీల్ సినిమాల గురించి మాట్లాడగానే ప్రేక్షకులకు ముందుగా గుర్తుకొచ్చేది బ్లాక్ అండ్ గ్రే ఛాయలతో కూడిన విజువల్స్, చీకటి నేపథ్యాలు, మాస్ యాక్షన్ సన్నివేశాలు. 'కేజీఎఫ్', 'సలార్' వంటి చిత్రాల్లో ఆయన అనుసరించిన దృశ్యశైలి ప్రత్యేక గుర్తింపు తెచ్చుకుంది. అయితే 'డ్రాగన్' విషయంలో మాత్రం ఆయన కొత్త ప్రయోగం చేయనున్నారనే ప్రచారం ఆసక్తిని రేకెత్తిస్తోంది. ఈ సినిమా ఫ్లాష్‌బ్యాక్ భాగం పూర్తిగా రంగులమయంగా ఉంటుందని సినీ వర్గాల్లో చర్చ జరుగుతోంది. ఇప్పటివరకు ప్రశాంత్ నీల్ సినిమాల్లో కనిపించిన ముదురు రంగుల ఛాయలకు భిన్నంగా, ఈ భాగాన్ని మరో దృశ్యశైలిలో చూపించనున్నారని సమాచారం. ఒకవేళ ఈ వార్త నిజమైతే, కథలోని గతానికి సంబంధించిన సన్నివేశాలు సినిమాకు ప్రత్యేకమైన రూపాన్ని తీసుకురావచ్చు.

వచ్చే ఏడాది దీపావళికి 'స్పిరిట్'



పాన్ ఇండియా ప్రేక్షకులంతా ఆసక్తిగా ఎదురుచూస్తున్న సినిమాల్లో 'స్పిరిట్' ముందు వరుసలో ఉంటుంది. సాధారణంగా సందీప్‌రెడ్డి వంగా సినిమాల్లో హీరోలు విచిత్రమైన యాటిట్యూడ్‌తో కనిపిస్తుంటారు. 'అర్జున్‌రెడ్డి'లో విజయ్ దేవరకొండ, 'కబీర్‌సింగ్'లో షాహిద్‌కపూర్, 'యానిమల్'లో రణబీర్‌కపూర్ పాత్రలే అందుకు నిదర్శనాలు. ప్రస్తుతం తెరకెక్కిస్తున్న 'స్పిరిట్' సినిమాలో పాన్ ఇండియా సూపర్‌స్టార్ అయిన ప్రభాస్‌ని సందీప్ ఎలా చూపించబోతున్నాడు?.. అనే ఊహే ప్రేక్షకులను రోమాంచితులను చేస్తున్నది. అందుతున్న సమాచారం ప్రకారం ఇందులో ప్రభాస్ పాత్ర.. విభిన్నంగా, విచిత్రంగా, మాస్ ప్రేక్షకులు మురిసిపోయేలా, సగటు ప్రేక్షకుడు సంబరపడిపోయేలా, యువతరం ఉర్రూతలూగేలా ఉంటుందట. భద్రకాళి పిక్చర్స్, టీ-సిరీస్ ఫిల్మ్స్ కలిసి నిర్మిస్తున్న ఈ పాన్ ఇండియా యాక్షన్ డ్రామా వచ్చే ఏడాది అక్టోబర్ 29న దీపావళి కానుకగా విడుదల కానున్నది. ఈ విషయాన్ని తెలియజేస్తూ ఆదివారం రిలీజ్ డేట్ పోస్టర్‌ని మేకర్స్ విడుదల చేశారు. ఇంటెన్స్‌గా స్టైలిష్, మిస్టీరియస్ అవతారంలో ఉన్న ప్రభాస్‌ని ఈ పోస్టర్‌లో చూడొచ్చు. బ్లాక్ క్యాప్, డార్క్ సన్ గ్లాసెస్, గడ్డంతో, రఫ్ అండ్ టఫ్‌గా క్లోజప్ ప్రొఫైల్ షాట్‌లో ప్రభాస్ ఈ పోస్టర్‌లో కనిపిస్తున్నారు. పవర్‌ఫుల్ కథతో, క్రేజీ కాంబినేషన్‌లో రానున్న ఈ చిత్రంలో త్రిప్తి డిమ్రీ కథానాయిక. వివేక్ ఒబెరాయ్ కీలకపాత్రధారి. ప్రణయ్‌రెడ్డి వంగా, భూషణ్‌కుమార్ నిర్మాతలు.





Printed, Published and Owned by Shaik Yacoob Pasha, Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Telangana. Printed at SUPHALA AKSHARAM Printers, RNI ref.no PRESS/2026/126/7878/00001375, e-mail: aksharamnewsts@gmail.com, Editor: SHAIK YACOOB PASHA, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609